


# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

బుధవారం,9 జులై 2025

8 పేజీలు


## నది పరివాహక ప్రాంతాల ప్రజలు

# అప్రమత్తంగా ఉండాలి

### గోదావరి నది ప్రవహించే ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్





**వేలేరుపాడు,మేజర్‌న్యూస్ :** గోదావరి నది పరివాహక ప్రాంతాల గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి విజ్ఞప్తి చేశారు.మంగళవారం వేలేరుపాడులో వరదలపై ముందస్తు ప్రణాళిక సమావేశం అనంతరం తాటుకూరుగొమ్ముమద్ద గోదావరి వరద ప్రవాహాన్ని పరిశీలించారు. గోదావరి వరద పెరుగుతున్న నేపధ్యంలో ఆప్రాంత ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు.ముఖ్యంగా రైతులు,ప్రజలు,పశువుల కాపరులు, చేపలుపట్టేవారు నదిలోకి దిగవద్దని సూచించారు. ప్రజలు అధికారులకు సహకరించాలన్నారు.24 గంటలపాటు నీటి వనరులపై నిఘాపెట్టాలని అధికారులకు సూచించారు. ముంపు ప్రాంతాల్లో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ వెంట జంగారెడ్డి గూడెం ఆర్డిఓ ఎం.వి.రమణ, తహశీల్దారు డి.వి.సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## పోలవరం ఏఎంసీ చైర్మన్

# పదవి ఇంకా ఖరారు కాలేదు

### ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్పష్టీకరణ



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** పోలవరం నియోజకవర్గానికి సంబంధించి ఇప్పటివరకు ఏఎంసీ చైర్మన్ అభ్యర్థిని ఇంకా కూటమి ప్రభుత్వం ప్రకటించలేదని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. మంగళవారం రాత్రి బర్రింకలపాడులోని ఆయన క్యాంపు కార్యాలయంలో 'సూర్య' ప్రతినిధితో మాట్లాడారు. ఈవిషయంలో వస్తున్న వదంతులను నాయకులు పట్టించుకోనవసరం లేదన్నారు. అక్కడక్కడ సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు నమ్మొద్దని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఒకరికి జైలు శిక్ష,ఐదుగురికి జరిమానా

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** డ్రంక్ అండ్ డ్రైవ్‌ను ఏలూరు 3టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు సిబ్బంది మంగళవారం నిర్వహించారు. న్యాయమూర్తి ఒకరికి జైలు శిక్ష, ఐదుగురికి జరిమానా విధించారు. జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలతో,డీఎస్పీ డి.శ్రావణ్ కుమార్ పర్యవేక్షణలో, ఏలూరు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావుఆధ్వర్యంలో డ్రంక్అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన కుర్రా శ్రీనివాస రావు కోతూరు గ్రామం, ధర్మారం మండలం, పెద్దపల్లి జిల్లా, తెలంగాణ రాష్ట్రం చెందిన వ్యక్తికి న్యాయమూర్తి 7రోజులు జైలు శిక్ష విధించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పాల్పడిన మరో ఐదుగురు వ్యక్తులకు ఒక్కొక్కరికి 7వేల చొప్పున జరిమానా విధించారు.ఈ సందర్భంగా త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు

- తరువాయి 2లో..

# తుఫానులు, వరదలు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి

- భద్రాచలం నుండి 9 లక్షల క్యూసెక్కుల వరద నీరు విడుదలయ్యే అవకాశం
- ఎటువంటి ప్రాణ,ఆస్థి నష్టాలు కలగకుండా చర్యలు
- అధికారులకు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశం





**వేలేరుపాడు,మేజర్‌న్యూస్ :** ప్రస్తుత వర్షాకాలంలో సంభవించే తుఫానులు, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలనిజిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వేలేరుపాడు తాహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం వరదలపై ముందస్తు ప్రణాళిక సమావేశంలో అన్నిశాఖల అధికారులతో వర్షాకాలంలో వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో తీసుకోవలసిన ముందస్తుగా తీసుకోవలసిన సంసిద్ధత చర్యలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రానున్న 3 రోజులలో భద్రాచలం నుండి గోదావరి వరద నీరు 9లక్షల క్యూసెక్కులపైగా పైగాదిగువకు వచ్చే అవకాశం ఉన్నదని,అంతేకాక పెద్దవాగు, ఎద్దు వాగుల నుండి కుక్కునూరు, వేలేరుపాడు

- తరువాయి 2లో..

## పిఎం 'ఫసల్ బీమా యోజన'ను

# రైతులు సద్వినియోగం చేసుకోవాలి



### - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం,మేజర్‌న్యూస్ :** కలెక్టరేట్ వశిష్ట సమావేశం నందు ఏఐసి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఖరీఫ్ 2025 సంబంధించి పంట నష్టాల వలన కలిగే ఆర్థిక ఇబ్బందుల నుండి రైతులను ఆదుకొనుటకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కన్వర్జెన్సీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన మంగళవారం రెవిన్యూ, వ్యవసాయం,హార్టికల్చర్ సహకార శాఖలతో జరిగింది. ఈసందర్భంగా జిల్లా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా (ఏసిఐ) కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పంట నష్టాల వలన కలిగే ఆర్థికఇబ్బందుల నుండి రైతులను ఆదు కొనుటకు గాను ఖరీఫ్ 2025కు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన అమలు చేస్తుందని, రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలనిఅన్నారు. బ్యాంకు ద్వారా కిసాన్ క్రెడిట్ కార్డు,వ్యవసాయ రుణం పొందిన వారు మీ యొక్క బ్యాంకు శాఖ ద్వారా బీమాను పొందవచ్చు అన్నారు.రుణం పొందిన వారు దగ్గరలో ఉన్న బ్యాంకుకు గాని, కామన్ సర్వీస్ సెంటర్‌కు గాని, బీమా కంపెనీ ద్వారా నిర్మించబడిన మధ్యవర్తుల ద్వారా గాని, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పోర్టల్ నందు గాని, మొబైల్ అప్లికేషన్ ద్వారా కూడా భీమాను పొందవచ్చు అన్నారు.ఈసమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్

- తరువాయి 2లో..

# నిషిద్ధ సిగరెట్లు,నిశ్శబ్ద మత్తు పదార్థాలు స్వాధీనం..

### - విద్యా సంస్థలకు సమీపంలోని విక్రయాలపై పోలీసుల కొరడా



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్త ఈగల్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రవి కృష్ణ ఉత్తర్వులను అనుసరించి జిల్లా వ్యాప్తంగా ఏలూరు, జంగారెడ్డి గూడెం,పోలవరం, నూజివీడు సబ్ డివిజన్ పరిధిలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో మంగళవారం ఆపరేషన్ సేవ్‌క్యాంపస్‌జోన్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై ఈ నెల 12 వ తేది వరకు జిల్లా వ్యాప్తంగా స్కూలు కాలేజీలు విద్యా సంస్థల వంద మీటర్ల దూరంలో ఎటువంటి మత్తు పదార్థాలు గానీ సిగరెట్లుగాని గంజాయి గాని అమ్మకాలు జరగకుండా తనిఖీలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా అదనపు ఎస్పి అడ్మిన్ ఎన్ సూరిచంద్రరావు సిఆర్ఆర్ రెడ్డి కళాశాల ప్రాంతంలోనూ ,వివిధ ప్రాంతాలలో ఐదు షాపులలో తనిఖీలు నిర్వహించి నిషిద్ధ సిగరెట్లు,నిశ్శబ్ద మత్తు పదార్థాలు అమ్మకాలపై దాడులు చేసి స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ అడ్మిన్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు లోపు పిల్లలకు సిగరెట్లు గాని మత్తుపదార్థాలు

- తరువాయి 2లో..

# 10 నాటికి పోషన్ ట్రాకర్ యాప్‌లో ఈకెవైసి,ముఖ గుర్తింపు నమోదు

**– టేక్ హెూమ్ రేషన్ పంపిణీ మొదటి దశ జూలై 15కు పూర్తి చేయాలి**

**– అంగన్వాడీ ఫ్రీ స్కూల్స్‌లో హాజరు నమోదు పురోగతి కనిపించాలి**



**ఏలూరు,మేజర్‌న్యూస్** : అంగన్వాడీ పోషణ్ ట్రాకర్‌లో లబ్దిదారుల ఈకెవైసి, ఫేస్ అథెంటికేషన్ ప్రక్రియను జూలై 10 కల్లా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి సిడిపివోలు,అంగన్వాడీ సూపర్ వైజర్లను ఆదేశించారు.మంగళవారం సిడిపివోలు, అంగన్వాడీ సూపర్ వైజర్లతో నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్‌లో టేక్ హెూమ్ రేషన్ పంపిణీ, పోషణ ట్రాకర్‌లో ఈకెవైసి నమోదు తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ పిల్లల సంరక్షణలో భాగంగా పోషణ్ ట్రాకర్ లో ఈకెవైసి నమోదు, ముఖగుర్తింపు నమోదు తప్పనిసరని ఈ ప్రక్రియను ఖచ్చితంగా ఈనెల 10 కల్లా పూర్తిచేయాలన్నారు. గర్భిణీలు, పాలిచ్చే తల్లులకు టేక్ హెూమ్ రేషన్ పంపిణీ మొదటి దశ జూలై 15 కల్లా పూర్తిచేయాలన్నారు. జిల్లాలోని అంగన్వాడీ ఫ్రీ స్కూల్స్ లో పిల్లల హాజరు వృద్ధిచెందాలని ఈ విషయంపై ధృష్టిపెట్టాలన్నారు. పై మూడు అంశాలపై ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల్లో నిరంతరం ఫోన్ చేసి లక్ష్యాలను సాధించాలన్నారు. ముఖగుర్తింపు, ఈకెవైసి నమోదు అయిన వారికి మాత్రమే కేంద్రం నుండి బడ్జెట్ విడుదలవుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో ఐసిడిఎస్ పిడి పి. శారద, సిడిపివోలు, అంగన్వాడీ సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

# టి.నర్సాపురం మండల టిడిపి గ్రామ కమిటీలకు ఎన్నికలు

**– పార్టీ పరిశీలకులు గుత్తా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహణ**

**టి.నర్సాపురం,మేజర్‌న్యూస్:** టి.నర్సాపురం మండల గ్రామ కమిటీల సంస్థాగత ఎన్నికల నిమిత్తం తెలుగుదేశం పార్టీ పరిశీలకులుగా ఏలూరు పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు గుత్తా వెంకటేశ్వరరావుని నియమించడం జరిగింది. ఆయన ఆధ్వర్యంలో మంగళవారం మక్కినవారిగూడెం గ్రామ పార్టీ,బండివారిగూడెంగ్రామ పార్టీ,అప్పలరాజు గూడెం,మర్రిగూడెం గ్రామ కమిటీల ఎన్నికలు నిర్వహించారు. మక్కినవారి గూడెం గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఆలపాటి పాపారావు,ఉపాధ్యక్షులుగా తంగేళ్ల ఆంజనేయులు,కార్యదర్శిగా యల్లాపు మురళీ శంకర్ ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో మక్కినవారి గూడెం గ్రామ సర్పంచ్ గోపాలరావు పిన్నమనేని మధు,ఆచంట అనిల్ కుమార్, యల్లాపు రామకృష్ణ,ఈ డా జగదీశ్వరరావు,మిద్దే కృష్ణా రావు, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బండివారి గూడెం గ్రామ కమిటీ అధ్యక్షులుగా వాసిరెడ్డి రామ్మోహనరావు, కార్యదర్శిగా కొలకలూరి సుబ్బారావును, ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బండివారి గూడెం సర్పంచ్ నాళం కాశీ,నాలం ప్రసాద్,బలుసు వేణుమాధవ్, అడపా మూర్తి పాల్గొన్నారు. అప్పలరాజు గూడెం గ్రామ కమిటీ అధ్యక్షులుగా కాటేపల్లి సత్యనారాయణ,కార్యదర్శిగా చల్లనాగ సుబ్బారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈకార్యక్రమంలోగన్నాన సురేంద్ర,మతుమల్లి నాగేంద్ర,తాళ్ల దుర్గారావు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. మర్రిగూడెం పార్టీ అధ్యక్షులుగా కుంజా ఆనంద రావు, కార్యదర్శిగా మెచ్చ వెంకటలక్ష్మి ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొట్టా రామారావు కుంజ వీరాస్వామి కుంజా లోకేశ్వరరావు మడకం వెంకటేశ్వరరావు ఆళ్ల నాగు సాయం ధర్మారావు కొరుసు దొరబాబు కార్యకర్తలు పాల్గొన్నారు.

**– నేడు బంధంచర్ల,కె.జగ్గవరం,తెడ్లం గ్రామ కమిటీల ఎన్నికలు –**

9వ తేదీ బుధవారం పరిశీలకులు గుత్తా వెంకటేశ్వరరావు నేతృత్వంలో టీ.నర్సాపురం మండలంలో ఉదయం 11 గంటలకు బంధంచర్ల, మధ్యాహ్నం 2గంటలకు కే జగ్గవరం సాయంత్రం 4 గంటలకు తెడ్లం గ్రామ కమిటీలకు ఎన్నికలు జరుగుతాయని టిడిపి నాయకులు తెలిపారు.

# నిషిద్ధ సిగరెట్లు,నిశ్శబ్ద మత్తు పదార్ధాలు స్వాధీనం..

మొదటిపేజి తరువాయి

గానీ అమ్మకాలు జరపరాదని చిన్న పిల్లలకు ఇటువంటి వస్తువులు అనగా సిగరెట్లు మత్తు కలిగించే పదార్ధాలు అమ్మకాలు జరపవని బోర్డులను షాపులు ముందు ఉంచాలని జిల్లా ఎస్పీ ఆదేశాలపై జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఈతనిఖీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు వారి పిల్లలు నడవడికపై గమనిస్తూ తగినచర్యలు తీసుకోవాలని,ఏదైనా మత్తుపదార్ధాలకు అలవాటుపడిన లేదా మత్తు పదార్ధాలు సేవించిన పిల్లలను డిఅడిక్షన్ ద్వారాకి వాటికి దూరంగా ఉండేలాగా చర్యలు తీసుకొనబడతాయని వివరించారు.ఈ తనిఖీలు మరిన్ని రోజులు జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు డిఎస్పి డిశ్రావణ్ కుమార్, ఆర్ఎస్ఐ ఉదయ భాస్కర్ హెడ్ కానిస్టేబుల్ సూర్య చక్ర, ఏలూరు టూ టౌన్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్,3 టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు 3 టౌన్ ఎస్ఐ రాంబాబు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు,

## బెల్ట్ షాపులపై దాడి : ఒకరి అరెస్టు - మరొకరిపై కేసు నమోదు

**టి.నరసాపురం,మేజర్‌న్యూస్** : జిల్లా ప్రోహిబిషన్ అండ్ఎక్సైజ్ ,అధికారుల ఆదేశాలతో మండలంలో మంగళవారం జరిగిన ఎక్సైజ్ దాడుల్లో ఇద్దరు వ్యక్తులపై కేసునమోదు చేసినట్లు చింతలపూడి ఎక్సైజ్ సిఐ పి అశోక్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని టి.నరసాపురం మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన ధరావతు రమేశ్ వద్ద నుండి నాటు సారాయి తయారీకి అవసరమయిన (200) లీటర్లు పులిసిన బెల్లపు ఊటను గుర్తించి దానిని ధ్వంసం చేసి,ఆ వ్యక్తి పై పరారీ కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఇంటివద్ద బెల్ట్ షాపు నిర్వహిస్తున్న రాజుపోతేపల్లి గ్రామానికి చెందిన మండపాటి రాజారావు వద్దనుండి 10 మధ్యం సీసాలతో అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ దాడులలో చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్ఐ జెజగ్గారావు,ఎన్ఫోర్స్మెంట్ఏలూరుఇన్స్పెక్టర్ బోగేశ్వరరావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ టాస్క్ ఫోర్స్ ఏలూరు ఎస్ఐ మొహమ్మద్ ఆరిఫ్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిరస్మరనీయులు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్

**పాలకోడేరు,మేజర్‌న్యూస్:** భూమిమీద కోట్లమంది పుడతారు చనిపోతారు చనిపోయిన తర్వాత కూడా లక్షల మంది ప్రజలగుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిన వ్యక్తి దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ అన్నారు మండల కేంద్రమైన పాలకోడేరులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిహెచ్ పాపారావు నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో మంగళవారం వై యస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ మాట్లాడుతూ చనిపోయిన తర్వాత కూడా లక్షలమంది మనస్సుల్లో నిలిచిన వ్యక్తి రాజశేఖర్ రెడ్డి అన్నారు. కడప గడ్డపై పులివెందులలో జన్మించిన పులి బిడ్డ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పేదలకు వైద్య సహాయం అందించాలని ఉందేశంతో ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి ఎంతోమంది నిరు పేదలకు సహాయం చేసినటువంటి వ్యక్తి అన్నారు రాబోయే రోజుల్లో వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటం ఖాయం అని జగన్ మోహన్ రెడ్డి ని ముఖ్య మంత్రిగా చూస్తాం అని అన్నారు ఉండి నియోజకవర్గ వై సీ పీ పార్టీ ఇన్చార్జి పీవీఎల్ నరసింహ రాజునీ పార్టీ కుంటుంభ సభ్యులు అంత కష్టపడి పని చేసి పీ వీ ఎల్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాల్సిన భాధ్యత మన అందరిపై ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల బీసీ నాయకులు బొక్క రాంబాబు,పీవీ ఎల్ నరసింహ రాజు,మండల అధ్యక్షులు సీహెచ్ పాపారావు పాలకోడేరు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఒకరికి జైలు శిక్ష,ఐదుగురికి జరిమానా

మొదటిపేజి తరువాయి

తెలియజేసిన విషయంమద్యం సేవించి వాహనం నడపడం అనేది వ్యక్తిగత ప్రమాదమే కాకుండా సమాజానికి కూడా ముప్పు కలిగించే చర్యఅన్నారు.మద్యం మత్తులో డ్రైవింగ్ వలన జరిగిన ప్రమాదాల్లో ఎంతమంది నిర్దోషులు ప్రాణాలు కోల్పోతున్నారు. వారి కుటుంబాలు జీవనాధారాన్ని కోల్పోయి రోడ్డుపాలవుతున్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తూ మద్యం సేవించిన పక్షంలో వాహనాలు నడపకూడదు. ఇలాంటి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించమని,కఠిన చర్యలు తప్పవని" అన్నారు.జిల్లా పోలీసు విభాగం ప్రజల సహకారంతో రోడ్డు భద్రత కోసం నిరంతరం కృషిచేస్తుందని,ప్రజలు చట్టాలను గౌరవించి పోలీసులకు సహకరించవలసిందిగా కోరారు.

# తుఫానులు, వరదలు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి

మొదటిపేజి తరువాయి

మండలాలకు వరద ముంపు ప్రభావం పొంచి ఉన్నందున, ఆయా ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసి,ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు ప్రణాళిక రూపొందించాలన్నారు. భద్రాచలంవద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీకి ముందుగానే అధికారులు సహాయక చర్యలకు సిద్ధం కావాలని,ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టాలు సంభవించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ముంపు ప్రమాద ప్రాంతాలలోని గర్భిణీలు, పిల్లలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, వృద్దులు, విభిన్న ప్రతిభావంతులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రసవానికి సిద్ధంగా ఉన్న గర్భిణీలను దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలన్నారు. కొయిదా వంటి కొండ ప్రాంతాల గ్రామాల ప్రజలకు, వరద ముంపు ప్రభావిత ప్రాంతాల ప్రజలకు టార్పాలిన్లు పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాన్లు, వరదల సమయంలో విద్యుత్ స్థంబాల కారణంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా సంసిద్ధత చర్యలు తీసుకోవాలని, వరద ప్రభావిత ప్రాంతాలలో సమాచార వ్యవస్థ పనిచేసే విధంగా సెల్ టవర్ల వద్ద జనెటర్లు ఏర్పాటు చేయాలనీ, సోలార్ లైట్లు సిద్ధం చేయాలనీ విద్యుత్ శాఖాధికారులను కలెక్టర్ ఆదేశించారు.

వరద ప్రభావిత ప్రాంతాలలో త్రాగునీరు కలుషితం కాకుండా రక్షిత త్రాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని, త్రాగునీటి పైపులైన్లు, డ్రైనేజి పైప్ లైన్లు కలవకుండా చూడాలన్నారు. వరద ప్రభావిత గ్రామాలలో అత్యవసర సమయంలో పంపిణీ నిమిత్తం 3 నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు సిద్ధం చేయాలనీ పౌర సరఫరాల శాఖాధికారులను కలెక్టర్ ఆదేశించారు.అత్యవసర సమయాలలో వినియోగం నిమిత్తం బోట్లను సిద్ధం చేయాలనీ మత్స్య శాఖాధికారులను కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి,ఆర్డీఓ రమణ,డిఆర్‌డిఏ పీడీ కె.విజయరాజు, ఇరిగేషన్ ఎస్ఈ నాగార్జునరావు డిపిఓ కె.అనురాధ,ఆర్ డబ్ల్యూ ఎస్ఎస్ఈ త్రినాథ్ బాబు,వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ హబీబ్ భాషా,ట్రాన్స్కో ఎస్ఈ సాల్మన్ రాజు,గృహనిర్మాణశాఖపీడీ సత్యనారాయణ,డిఎస్పి వెంకటేశ్వం రావు, తాహసిల్దార్‌డి.వీ.సత్యనారాయణప్రభృతులు పాల్గొన్నారు.

# పిఎం 'ఫసల్ బీమా యోజన'ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

మొదటిపేజి తరువాయి

కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ఎవరు నష్టపోకుండా సిసిఆర్సి క్రాఫ్ లోని వారి అందరికీ ఈ పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. అనంతరం ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన గోడ పత్రికను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు, ఎల్‌డిఎం నాగేంద్ర ప్రసాద్, సిపిఓ కంటిపూడి శ్రీనివాసరావు, జిల్లా సహకార శాఖ అధికారి మురళీకృష్ణ, జిల్లా ఉద్యాన శాఖ అధికారి దేవేంద్ర కుమార్, ఏఐసి కార్పొరేషన్ అసిస్టెంట్ మేనేజర్ కే సంపత్ కుమార్, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్, ఎం ఏ ఓలు, బ్యాంకర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహానేత డాక్టర్ వైయస్సార్ జయంతి వేడుకలు



**కుక్కునూరు,మేజర్‌న్యూస్:** వైసిపి మండల పార్టీ అధ్యక్షులు తాండ్ర రాజేష్ ఆధ్వర్యంలో దివంగత మహానేత వై.యస్ రాజశేఖర్ రెడ్డి76వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముందుగా కుక్కునూరు ప్రధాన రహదారి, సంజీవ్ నగర్ యందు ఉన్నా మహా నేత విగ్రహాలకు పులా మాలలు వేసి నివాళులు అర్పించి కేకు కాట్ చేసారు, అనంతరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు యందు ఉన్నా పేసెంట్లకు పండ్లు, బ్రెడ్ ప్యాకేట్స్ అందించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు తాండ్ర రాజేష్ మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ పథకాల ప్రదాత అభివృద్ధికి నడకలు నేర్పిన నేత రాజశేఖరరెడ్డి అని అన్నారు.వైయస్సార్ హయాంలో అభివృద్ధి పరుగులు పెట్టిందన్నారు. ఆరోగ్యశ్రీ, 108, 104, అర్హులందరికీ ఇళ్ళు, ఉచిత విద్యుత్, రుణమాఫీ, ఫీజు రీయంబర్స్మెంట్ తదితర ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన అపరభగీరథుడు రాజశేఖరరెడ్డి అని సంక్షేమానికి పెట్టిన పేరు వైఎస్ఆర్ అని, రైతులకు, విద్యార్థుల, బడుగు బలహీన వర్గాల, మైనారిటీల సంక్షేమం కోసం ఆలోచించి ప్రతి ఒక్కరికి అండగా నిలిచి రైతును రాజు చేసింది వైఎస్ఆర్ అని కొనియాడారు.మహా నేత ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు, వైఎస్ఆర్ పాలన స్వర్ణయుగంగా సాగిందన్నారు వారి హయాంలో రాష్ట్రంలో ఎక్కడా పూరిగుడిసె లేకుండా అర్హులందరికీ పక్కా భవనాలు ఇచ్చి దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు.వైఎస్ఆర్ బాటలోనే పయనించి వారి ఆశయాలను సాధిస్తామని తాండ్ర రాజేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు రావు వినోద్, నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్చ్ మల్లేల చంటి నాయుడు, కుచర్లపాటి కృష్ణంరాజు, చిన్న నర్సింహారాజు, రాయి సత్యనారాయణ, పగిళ్ల అల్లేశ్, చిలకా భను ప్రసాద్, పగిళ్ల అనిల్, జక్కం నాగేశ్వర్రావు, కొటారు చలపతి, ఆవులూరి శ్రీను, మన్యం కోటేశ్వరావు, కివ్వకా సర్పంచ్ మడివి రాజులూ, పెద్దిపల్లి రామయ్యా, విన్నపాల ప్రభాకర్రావు, సుబ్బరాజు, గోలి అర్జున్, గోమ్ముగూడెం మహేష్, నగరం శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కిషోర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు



**ఎఆర్టీసీ డిపో మేనేజర్ సత్తి సుబ్బన్న రెడ్డి**

**పెనుమంట్ర, మేజర్‌న్యూస్ :** మార్టేరు గ్రామంలో కిషోర్ చారిటబుల్ ట్రస్ట్ నందు ట్రస్ట్ చీఫ్ పాట్రన్ ఖండవల్లి కిషోర్ యూఎస్ఏ నుండి వచ్చిన సందర్భంలో మార్టేరు లో ట్రస్ట్ సభ్యులు, ఊరి పెద్దలు, అనేక సేవ సంస్థల వారితో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంలో ట్రస్ట్ ఫౌండర్, అంతర్జాతీయ బాస్కెట్బాల్ క్రీడాకారుడు, నర్సాపురం ఆర్టీసీ డిపో మేనేజర్ సత్తి సుబ్బన్న రెడ్డి మాట్లాడుతూ గత కొంతకాలంగా కిషోర్ చారిటబుల్ ట్రస్ట్ పేరు మీదుగా అనేక సేవా కార్యక్రమాలు, పలు క్రీడా ప్రాముఖ్యత కలిగిన కార్యక్రమాలు, కుట్టు మిషన్ కార్యక్రమాలు, యోగా కార్యక్రమాలు ఇలా అనేకమైన కార్యక్రమాలు ట్రస్ట్ నందు నిర్వహిస్తూ అనేక మందికి వారి భవిష్యత్తుకు బాటలు వేస్తూ ఉందని తెలియజేశారు, ఖండవల్లి కిషోర్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను సుబ్బన్న రెడ్డితో కలిసి మరింత ప్రోత్సాహకరంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు, ఈ ఆత్మీయ సమావేశంలో పలువురు వక్తలు వారి వారి అభిప్రాయాలను తెలియజేస్తూ ఈ చారిటబుల్ ట్రస్ట్ అనేక మందికి ఆదర్శప్రాయంగా ఉంటుందని కొనియాడారు, ఈ కార్యక్రమంలో భాగంగా వికలాంగులకు ఉపయోగపడేలా రెండు వీల్ చైర్స్ ను ఖండవల్లి కిషోర్ చేతుల మీదుగా ప్రజెంట్ చేయడం జరిగింది, మార్టేరు లో ఉన్నటువంటి పలు సేవా సంఘాలు క్రీడా సంఘాలు, మానవతా సంస్థ సభ్యులు, సీనియర్ సిటిజన్ సభ్యులు, వై బి ఎ సభ్యులు, పిపిఆర్ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు, పలువురు క్రీడాకారులు, మిషన్, జ్యూట్ బ్యాగ్ కుట్టడం నేర్చుకున్న మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనిఈకార్యక్రమాన్ని జయప్రదంచేయడం జరిగిందని అన్నారు.

# రోటరీ ఆధ్వర్యంలో టిబి వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లు



**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఎం నవ్య జీవన్ ఆధ్వర్యంలో ఆశా డే కార్యక్రమంలో టిబి ముక్తి భారత్ అభియాన్ ప్రోగ్రాంలో రోటరీ క్లబ్ పాలకొల్లు అధ్యక్షులు డాక్టర్ కోసూరి రామకృష్ణ ఆనందరాజు సహకారంతో 20మంది టీబీవ్యాధిగ్రస్తులకు నిక్షయమిత్ర పోషకాహార కిట్లు అందజేశారు. ఈసందర్భంగా డాక్టర్ ఆనందరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో టీబి వ్యాధిగ్రస్తులు సరైన అవగాహన లేకమందులు సక్రమంగా వాడక. వ్యాధిని తీవ్ర స్థాయికి తెచ్చుకుని ప్రాణాపాయానికి గురవుతున్నారని. టిబి మందులతో పాటు సరైన పోషకాహారం తీసుకుంటే వ్యాధి నుంచి బయట పడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా టిబి. లెప్రసీ. ఎయిడ్స్ కంట్రోల్ అధికారి డాక్టర్ కె.రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు. తే మడపడుట .సాయంత్రం వేళ జ్వరం వచ్చుట ఆకలి మందగించుట. బరువు తగ్గుట. తదితరు లక్షణాలు ఉంటే వెంటనే దగ్గరలో ఉన్న ఆశ ఏ ఎన్ ఎం ను సంప్రదించి తెమడ పరీక్షలు చేయించుకుంటే వ్యాధి నిర్ధారణ అయినచో ఆరు నెలలకు మందులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని. వాటితో పాటు ఆరు నెలలు వెయ్యి రూపాయలు చొప్పున పోషకాహార నిమిత్తం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వీటితో పాటు స్వచ్ఛంద సంస్థల ద్వారా అదనపు పోషకాహారం అందించడం జరుగుతుందని. ఇందులో భాగంగా రోటరీ క్లబ్ పాలకొల్లు అధ్యక్షులు డాక్టర్ ఆనంద రాజు ఆధ్వర్యంలో పోషకాహారం అందించడం సంతోషకరమని రోటరీక్లబ్ టీంని అభినందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి పోతాబత్తుల సత్యనారాయణ. కోశాధికారి గన్నబత్తుల శ్రీనివాస్. రాపాక రత్నం రాజు. డిపిసి.ఆర్. విద్యానంద్. ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు. పీహెచ్ఎన్ పి.ఎలిజిబెత్. సూపర్వైజర్ ఎస్కె అమలేశ్వరరావు.కె సత్తి బాబు. ఎం.సాయికుమార్. పి.సత్యనారాయణ. బి.లక్ష్మీనారాయణ. ఏఎన్ ఎం లు. ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన అధికారులు

**కుక్కునూరు,మేజర్‌న్యూస్ :** గోదావరి వరదల దృష్టిలో ఉంచుకుని లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందస్తు జాగ్రత్త చర్యగా పునరావాస కేంద్రాలకు తరలించే సందర్భంలో పునరావాస కేంద్రంలో ఏర్పాటులను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి వారి ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని దాచారం ఆర్అండ్ఆర్ కాలనీను పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, గృహనిర్మాణశాఖ అధికారులు పరిశీలించారు.

వరద బాధితులకు పునరావాస కేంద్రాల్లో ఏటువంటి ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపట్టారు .దాచారం ఆర్అండ్ఆర్ కాలనీనీ సందర్శించిన వారిలో పంచాయతీరాజ్ ఎస్ఈ కె.శ్రీను,ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ జి.త్రినాథ్ బాబు,గృహ నిర్మాణ శాఖ పీడి జి.సత్యనారాయణ తదితరులున్నారు.

## కళాకారుల సంఘం అధ్యక్షునిగా నాగూర్ సాహెబ్



**తాడేపల్లిగూడెం , మేజర్‌న్యూస్ :** రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షునిగా షేక్ నాగూర్ సాహెబ్ ఎన్నికయ్యారు. స్థానిక వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపంలో మంగళవారం నిర్వహించారు. సమావేశానికి సూరంపూడి వెంకటరమణ అధ్యక్షత వహించారు. ఉపాధ్యక్షులుగా జి. శరత్ బాబు, కూచి వెంకట నాగేశ్వరరావు ( సాయి చిరు), ప్రధాన కార్యదర్శిగా చింతకాయల వంశీకృష్ణ, కోశాధికారిగా ఏలూరి జగదీశ్, కార్యదర్శులుగా జె కె కృష్ణ, మిరియాల రవి బాబు, మహిళా అధ్యక్షురాలు కవురు శారద ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా కొల్లి రమావతి, సీర కొండలరావు, షేక్ ఖాసిం సాహెబ్ వ్యవహరించారు. మాసా బాబురావు తదితరులు మాట్లాడారు.

విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు, కవి బండారు జ్ఞాన ప్రసాద్ సంఘ శాశ్వత నిధికి రూ 5000 లు వితరణ చేశారు. ఇకపై ప్రతినెల పేద కళాకారుని నగదు సహాయం అంద జేస్తానని వెల్లడించారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు సమావేశంలో పాల్గొన్నారు. ఈనెల 27వ తేదీన సంఘం 46 వ వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది

## ఆరుగొలనులో స్వచ్ఛ సర్వేక్షన్ కేంద్ర బృంద పరిశీలన



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం మండలం ఆరుగాలనులో స్వచ్ఛ సర్వేక్షన్ కేంద్ర బృందం మంగళవారం పర్యటించింది. కేంద్ర ప్రభుత్వం నియమించిన ఒక బృందం గ్రామంలో పారిశుధ్యం, ఇంటింటి పరిశుభ్రత, ప్రజల వ్యక్తిగత పరిశుభ్రత, పాఠశాలలు, ఆలయాలు, చర్చిల్లో పరిశుభ్రత పై పరిశీలించారు. ఈ సందర్భంగా సత్య సర్వేక్షన్ కేంద్ర బృంద జిల్లా కోఆర్డినేటర్ మధుమతి ఇంటింటికి తిరిగి వ్యక్తిగత వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సచివాలయ వసతులు, పారిశుద్ధ్య తదితర అంశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కన్సల్టెంట్ ఎం సంతోష్ కుమార్, డిప్యూటీ ఎంపీడీవో ఎం వెంకటేష్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాజా శ్రీనివాస్, సర్పంచ్ పీతల బుచ్చిబాబు, కార్యదర్శి తల్లాప్రగడ రవిచంద్ర, ఎమ్మార్వీ ఎం రవి కిరణ్, సచివాలయ సిబ్బంది, అంగన్వాడి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# పెంటపాడు మండలంలో సుపరిపాలనలో తొలి అడుగు

### మొక్కలు నాటడం, జల జీవన్ మిషన్లో భాగంగా పైప్ లైన్‌కు శంకుస్థాపనలు



**పెంటపాడు, మేజర్‌న్యూస్:** పెంటపాడు మండలం బి.కొండేపాడు గ్రామంలో బొక్క శ్రీనివాస్ ఆధ్వర్యంలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ మల్లికార్జున్ రావు పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి కూటమి పరిపాలన పై ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకుని రానున్న కాలంలో వారి సమస్యలు తీర్చే విధంగా కృషి చేస్తానని బాబ్జి గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో పెంటపాడు మండల అధ్యక్షుడు చలపతి వెంకటరావు, టైలర్స్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశం స్వామి, తనుకొండ సుదర్శన్, మొలగాల సుబ్రహ్మణ్యం పాసినిపూడి రాంబాబు వీరవల్లి గోపాలరావు అల్లూరి రమేష్ యూనిట్ బూత్ ఇన్చార్జిలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి హయాంలో పల్లెల్లో అభివృద్ధి పండుగ



రాష్ట్ర విప్ బొలిశెట్టి శ్రీనివాస్

**పెంటపాడు, మేజర్‌న్యూస్:** వన మహోత్సవం – 2025 సందర్భంగా మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద పెంటపాడు మండలం, కోరుమిల్లి గ్రామం లో మొక్కలు నాటే కార్యక్రమంలో బొలిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి హయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన గ్రామాలను కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో అభివృద్ధి దిశగా బాటలు వేస్తుందని గ్రామాలలో పండగ వాతావరణం నెలకొందని ఆయన అన్నారు. నేడు ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలను ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆశయాలతోరాష్ట్రంఅభివృద్ధి చెందుతుం దని ఆయన తెలిపారు. సంవత్సర కాలముగా నియోజకవర్గంలో అనేక గ్రామాలలో రోడ్లను అభివృద్ధి చేసి చూపామని అన్నారు. ఈ విషయమై మరికొన్ని రహదారుల నిర్మాణానికి ఉపముఖ్యమంత్రిని కోరగా తక్షణం స్పందించి నిధులు మంజూరు చేస్తారని తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో రైతుల ఎకౌంట్ లలో సొమ్ములు లేక నరకయాతన అనుభవించారని, కూటమి ప్రభుత్వంలో పంట అందించిన 48 గంటల్లో రైతు ఎకౌంట్లో సొమ్ములు పడుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో ఎంపీటీసీ,జడ్పిటిసి, సర్పంచ్ ల పదవులు అలంకారప్రాయంగా ఉన్నాయని అన్నారు. నేడు వారు ప్రజల మధ్య స్వేచ్ఛగా గ్రామ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువస్తున్నారని చెప్పారు. సమస్యలను పార్టీలకు అతీతంగా తీర్చేందుకు సాయ శక్తుల ప్రయత్నిస్తామని అన్నారు. కోరుమిల్లి గ్రామం అభివృద్ధిలో భాగంగా అసంపూర్తిగా ఉన్న డ్వాక్రా భవనం నిర్మాణానికి చుండూరి సుబ్బారావు కుమారులు రూ 2లక్షల 25 వేల ఆర్థిక సహాయాన్ని అందించారని, అదేవిధంగా పిచ్చుకుల వెంకటేశ్వరరావు వాటర్ ప్లాంట్ ను అందించి ప్రజలను ఆదుకుంటున్న దాతలను ఆయన కొనియాడారు. పి 4లో భాగంగా గ్రామం నుండి 134 బంగారు కుటుంబాలను గుర్తించామని, ఆయా కుటుంబాలకు విద్యా వైద్యం అందించేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తారని తెలిపారు. ముఖ్యమంత్రి నూతన విధానాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో తీసుకువెళుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుమిల్లి సర్పంచ్, వార్డ్ సభ్యులు, మండల ప్రాదేశిక సభ్యులు, చుండూరి సుబ్బారావు కుమారులు గణేష్ మురళీ కృష్ణ, ఆనంద సాయికుమార్, జనసేన పార్టీ నాయకులు జేనుల సురేంద్ర, పెన్నాడ భోగేశ్వరరావు, పిచ్చుకల వెంకటేశ్వర రావు, ములగాల శివ, ద్వారబంధం సురేష్, కాజులూరి మల్లేశ్వరరావు, పుల్ల బాబి, వర్తనపల్లి కాశి, పాలూరి వెంకటేశ్వరరావు, పైబోయిన రఘు, మైలవరపు పెదబాబు, గుండుమోగుల సురేష్, చాపల రమేష్, బైనపాలెపు ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్‌ను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



**నరసాపురం,మేజర్‌న్యూస్** : నరసాపురం స్టీమర్ రోడ్‌లో ఉన్న అన్న క్యాంటీన్‌ను మున్సిపల్ కమిషనర్ ఎం.అంజయ్య మంగళవారం పరిశీలించారు.అన్న క్యాంటీన్‌లో హల్పాహారం,భోజనం చేస్తున్నవారితో ముఖాముఖీగా మాట్లాడి అన్నక్యాంటీన్లు ప్రజలకు మౌలిక అవసరాలను తీర్చే కేంద్రాలుగా మారాయని, అందువల్ల నిత్యం ఈ క్యాంటీన్లను పరిశీలించి ఏర్పాట్లను సమీక్షించాలని సూచించారు. క్యాంటీన్లలో శు భ్రతను ఖచ్చితంగా పాటించడంతో పాటు రోజూ సమయానికి నాణ్యమైన భోజనం అందించాల్సిన బాధ్యత అక్షయపాత్ర సిబ్బందిపై ఉందన్నారు. క్యాంటీన్లలో త్రాగునీరు శుభ్రంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఆహార పదార్థాల నాణ్యతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు క్యాంటీన్లలో క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఆ క్యూఆర్ కోడ్ను స్కాన్ చేయడం ద్వారా ఆహార సంబంధిత సమాచారం పొందేలా చేసుకోవచ్చని తెలిపారు. క్యాంటీన్ కు వచ్చే ప్రతి ఒక్కరూ క్యూఆర్ కోడ్ వినియోగంపై అవగాహన కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచిస్తూ అన్నక్యాంటీన్ సేవలను మరింత ప్రభావవంతంగా అందించేందుకు అధికారులు కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ పేర్కొన్నారు.

# మనుషుల అక్రమ రవాణా నిరోధించడంచడం అందరి భాధ్యత




సిడిపిఓ ఊర్మిళ

**నర్సాపురం,మేజర్‌న్యూస్** : ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ మనుషుల అక్రమ రవాణా పై అవగాహనా కార్యక్రమం నర్సా పురం ఎంపీడీఓ భవనం హాల్ నందు జరిగింది.రెండు రోజుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.ఈ శిక్షణ కార్యక్రమం ను ఉద్దేశించి సీడీపీఓ ఊర్మిళ మాట్లాడుతూ ఈ అక్రమ రవాణా అనేది ప్రపంచం లోనే అతి పెద్ద నేరంగా ఉంది, ప్రతి రోజు ఎంతో మంది అమ్మాయిలు, మహిళలు దీనికి గుర వుతున్నారు, ప్రతి ఒక్కరు దీని పైన అవగాహనా కలిగి ఉండాలని, ఉద్యోగం, సినిమా అవకాశాల పేరుతో మోసం చేసి విదేశాలకు అమ్ముతున్నారని అన్నారు. ప్రతి మహిళ తమ పరిధిలో ఉన్న వారికీ అవగాహన కల్పించి రక్షించాలని అన్నారు.ప్రజ్వల కో–ఆర్డినేటర్ శ్రావ్య శృతి మాట్లాడుతూ ఈ అక్రమ రవాణాకు, లైంగిక వ్యాపారానికి వ్యతిరేకంగా ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ గత 28 సంవత్సరాలుగా పద్మశ్రీ డా. సునీత కృష్ణన్ ఆధ్వర్యంలో సంబంధిత మహిళా శిశు సంక్షేమ శాఖ, పోలీస్, విద్యా శాఖ, న్యాయ శాఖల సమన్వయముతో ఇప్పటి వరకు 29,200 మంది అమ్మాయిలను, మహిళలను కాపాడి వారికీ పునరావాసం కల్పించడం జరిగిందని వివరించారు. ఐసీడిఎస్ సూపెర్వైజ ర్ దుర్గా భవాని మాట్లాడుతూ సమాజం లో జరుగుతున్న అక్రమ రవాణా ను అరికట్టడంలో అందరు భాగస్వామ్యం కావాలి అని కోరారు.ప్రతి గ్రామ లలో కమ్యూనిటీ విజిలెంట్ గ్రూప్స్ ను ఏర్పాటు చేయడం ద్వారా అందరు అప్రమతంగా ఉంటారని అన్నారు. అక్రమ రవాణాకు గురి అయిన పిల్లలను శ్రమ దోపిడీ, అవయవాల దోపిడీ, లైంగిక దోపిడీ కి అమ్ముతున్నారని పేర్కొన్నారు.

అనుమానస్పద వ్యక్తుల నుండి మెసేజ్ గాని కాల్స్ గాని వచ్చినప్పుడు జాగ్రత్తగా ఉండాలని గురి అయిన సందర్భాలలో 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలని అన్నారు.గ్రామం పరిధిలో అవగాహనా కల్పించి జాగ్రత్త గా ఉండాలని చెప్పారు. ఈ లైంగిక వ్యాపారానికి పేద, మధ్య తరగతి, మారుమూల గ్రామాల యువతులను ఉద్యోగం, సినిమా అవకాశాలు, డబ్బు ఆశతో మభ్యపెట్టి తీసుకెళ్లి వ్యభిచార గృహలకు అమ్ముతున్నారు, అక్కడ వారు చాలా దుర్భర స్థితిలో చనిపోతున్నారు మనకు ఉన్న చట్టాలు వాటిని ఎలా ఉపయోగించాలి అని టీచర్లకి లఘు చిత్రల ద్వారా అవగాహనా కల్పించడం జరిగింది .ఈకార్యక్రమంలో ప్రజ్వల కోఆర్డినేటర్ అనిల్ కుమార్,చెన్నకేశవులు .ఐసీడి ఎస్ సూపెర్వైజర్స్, అంగన్ వాడి టీచర్స్, తదితరులు పాల్గొన్నారు.

# భట్లమగుటూరులో మెగా వన మహోత్సవ కార్యక్రమం



**పెనుమంత్ర, మేజర్ న్యూస్** :మన దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మెగా వన మహోత్సవం కార్యక్రమం భట్లమగుటూరులో పంచాయతీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మెగా వన మహోత్సవం కార్యక్రమం జరిగింది, తెలుగుదేశం గ్రామ అధ్యక్షులు జంగం చిట్టిబాబు, జనసేన గ్రామ అధ్యక్షులు బయ్యే బాలాజీ మొక్కలు నాటి గ్రామంలో ప్రతి ఒక్కరు తమ తమ ప్రదేశాలలో మొక్కలు నాటాలని అన్నారు, అందువలన కాలుష్యం ను నివారించవచ్చని ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని గ్రామస్తులకు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం ప్రధాని కార్యదర్శి గంట శ్రీను గ్రామ పంచాయతీ సెక్రెటరీ సుబ్బలక్ష్మి, పాలమూరి రాజేష్, ఫీల్డ్ అసిస్టెంట్ మూర్తి గ్రామస్తులు శ్రామికులు పాల్గొన్నారు.

# పేదల ఆశాజ్యోతి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి

## ఎంపీపీ ఇనుకొండ ధనలక్ష్మి






**యలమంచిలి, మేజర్‌న్యూస్:** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల ఆశాజ్యోతి అని యలమంచిలి ఎంపీపీ ఇనుకొండ ధనలక్ష్మి అన్నారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను పురస్కరించుకొని మండలంలో మంగళవారం ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ధనలక్ష్మి మాట్లాడుతూ ఎంత ఎదిగినా ఒదిగి ఉండే తత్వం కలిగిన రాజశేఖర్ రెడ్డి హయాంలో రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు, కులమతాలకతీతంగా బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరంకృషి చేశారన్నారు. తొలుత నాయకులు రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షులు ఉచ్చుల స్టాలిన్ బాబు, ఇనుకొండ రవికుమార్, సర్పంచుల ఛాంబర్ అధ్యక్షులు కౌరు గోపి , సర్పంచ్ మేడిది జ్ఞానమణి , మాజీ ఎంపీపీ రావూరి వెంకటరమణ బుజ్జి, బోనం బులివెంకన్న, నరసింహారావు, గుర్రాల వెంకట్రావు, కుక్కల బాలసంద్రన్, పాలపర్తి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# జడ్‌పి హైస్కూల్ గ్రౌండ్ అభివృద్ధికి రూ.50 వేలు విరాళం

## అందించిన మాజీ కౌన్సిలర్ సింగం సుబ్బారావు బ్రదర్స్



**తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్:** గిరిజన రత్న సింగం పట్టాభి, సుందర జానకమ్మ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్, ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ తెగల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సింగం సుబ్బారావు వారి సోదరులు కలిసి తాడేపల్లిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆట స్థలం కొరకు 50,116 రూపాయల విరాళం అందించారు. కాంట్రాక్టర్ సింగం త్రిమూర్తులు, సింగం బ్రదర్స్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ చేతుల మీదు గా తాడేపల్లిగూడెం జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు, ఎనిమిదవ వార్డు మాజీ కౌన్సిలర్ సత్యనారాయణ కి పాఠశాల అభివృద్ధి కొరకు 50,116 రూపాయలు విరాళం అందించారు. ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు సూరి, చాపల రమేష్, మలపాక చిట్టి, విర్ల శివ కాలరాజా తదితరులు పాల్గొన్నారు.

# పండ్ల తోటల పెంపకం ను సద్వినియోగం చేసుకోవాలి





**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**పాలకోడేరు,మేజర్‌న్యూస్:**మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద సన్న, చిన్నకారు రైతుల ఆర్థిక అభివృద్ధికి రైతుల పొలాల్లో పండ్లతోటల పెంపకం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలలి కలెక్టర్ చదలవాడ నాగరాణిమంగళవారం పాలకోడేరు మండలం కుముదవల్లి గ్రామపంచాయతీలో కలిదిండి సూర్యనారాయణ రాజు వ్యవసాయ క్షేత్రంలో కొబ్బరి మొక్కలను నాటి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పథకాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ సన్న, చిన్నకారు రైతులు ఆదాయ ఆర్జనతో పాటు, ఉపాధి కూలీలకు నిరంతరం పని కల్పించే లక్ష్యంతో ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అటవీ ప్రాంతాన్ని పెంపొందించడం, పండ్ల తోటలు పెంపకం ద్వారా సన్న చిన్నకారు రైతులకు ఆదాయాన్నిసమకూర్చాలనే ఆలోచనతో కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అలాగే వ్యవసాయ పనులు లేని కాలంలో ఉపాధి హామీ కూలీలకు కూడా పని కల్పించడంలో పండ్ల తోటలు పెంపకం ఎంతో దోహదపడుతుందన్నారు. 25 సెంట్లు నుండి ఐదు ఎకరాల భూమి కలిగిన ప్రతి ఒక్క రైతు ఈ పథకానికి అర్హులని, మూడు సంవత్సరాల పాటు తోటల పెంపకంను జిల్లా నీటి యాజమాన్య సంస్థ పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.అంతర పంటలు వేసుకుంటే మరింత ఆదాయాన్ని అర్జించడానికి తోడ్పడుతుందన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఒక లక్ష ఎకరాలలో ఉద్యానవన పంటల పెంపకానికి రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ రూపొందించి, మన జిల్లాకు 1500 ఎకరాలు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. ప్రస్తుతం 450 ఎకరాలలో సన్న, చిన్నకారు రైతుల వ్యవసాయ క్షేత్రాల్లో ఉద్యానవన తోటలు పెంపకానికి నేడు ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు.


మామిడి, నిమ్మ, జామ, తైవాన్ జామ, సపోటా, కొబ్బరి, సీతాఫలం, దానిమ్మ, డ్రాగన్, ఆయిల్ ఫామ్, కోకో, గులాబీ, మల్లె, మునగ పంటల పెంపకానికి ఆసక్తి కలిగిన రైతుల వ్యవసాయ క్షేత్రంలో ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలను నాటి మూడు సంవత్సరాల పాటు పర్యవేక్షణ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ పథకాన్ని సన్న, చిన్న కారు రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ కే సిహెచ్ అప్పారావు, ఏపీడి పి.సుజాత, గ్రామ సర్పంచ్ భూపతి రాజు వంశీకృష్ణంరాజు, తహసిల్దార్ ఎన్.విజయలక్ష్మి, ఎంపీడీవో రెడ్డియ్య, హౌసింగ్ ఏ.ఇ వెంకటేశ్వరరావు, డ్వామా సిబ్బంది, గ్రామ ప్రజలు, ఉపాధి కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

# కన్నాపురంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



**కొయ్యలగూడెం రూరల్, మేజర్‌న్యూస్** :కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందించే దిశగా కట్టుబడి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గ్రామీణ అభివృద్ధికి ఎంతగానో అభివృద్ధి చేస్తున్నారన్నారని ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా కన్నాపురం గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని బొరగం శ్రీనివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఏడాది పాలనలో ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందే దిశగా కృషి చేస్తున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాలను కల్పిస్తూ రోడ్లు ,త్రాగునీరు, విద్య ,వైద్య ,రంగాలలో యువ నేత లోకేష్ ఆధ్వర్యంలో పరుగులు తీస్తుందని ప్రజలకు తెలియజేశారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ మహిళలను సంక్షేమ ఫలాలను వివరిస్తూ కరపత్రాలను పంచిపెట్టారు.వృద్ధులకు ఒకరోజు ముందుగానే పెన్షన్ అధికారులు ఇస్తున్నారా లేదా? అని అడిగి తెలుసుకున్నారు.ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పారేపల్లి రామారావు,పారేపల్లి నరేష,నగేష్,గోపికృష్ణ బాజీ, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చినుకు పడినా, చిరుగాలి వీచినా కరెంటు కోతే....?



**కోతలు, అంతరాయాలు, ట్రిప్పింగ్‌లతో నిత్యం అవస్థలు**

**కొయ్యలగూడెం,మేజర్‌న్యూస్:**మండల కేంద్రమైన కొయ్యలగూడెంలో దాదాపు రెండు నెలలుగా ప్రతి నిత్యం కరెంటు కోతలు, అంతరాయం, ట్రిప్పింగ్ లతో విద్యుత్ సరఫరా నిలిపివేస్తుండటంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతూ, అసహనానికి గురవుతున్నారు. కరెంటు ఎప్పుడు ఉంటుందో, ఎప్పుడు పోతుందో అని తెలియడంలేదని వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల ఎలక్ట్రానిక్ వస్తువులు ఏమైపోతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫ్రిజ్ లు, నీటి మోటార్లు, పాడైపోయే పరిస్థితులు ఎక్కువగా ఉన్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోజులో కనీసం 10 నుంచి 15 సార్లు గంట, గంటకూ విద్యుత్ సరఫరా నిలిచిపోతుంది. ఒక గంటలో కనీసం మూడు, నాలుగుసార్లు ప్రతిసారీ 2 నుంచి 3 నిమిషాలు విద్యుత్ సరఫరా ట్రిప్ అవుతుందని వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం మధ్యహ్నం ఒంటి గంట నుంచి అరగంట లోపు 4 పర్యాయాలు విద్యుత్ సరఫరా ట్రిప్ అయ్యిందని, ఏమరుపాటుగా ఉంటే, విద్యుత్ ఉపయోగకరణాలు కాలిపోతాయని వినియోగదారులు అందోళన చెందుతున్నారు. వారానికి ఒక రోజు విద్యుత్ లైన్ల నిర్వహణ నిమిత్తం సుమారు 6 గంటలకు పైగానే విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా విద్యుత్ సరఫరా నిలిచిపోతుంది. చినుకు పడినా చిరుగాలి వీచినా, తీవ్రంగా ఎండ కాచినా...! రాత్రి, పగలు తేడా లేకుండా విద్యుత్ సరఫరా నిలిచిపోతుంది. ప్రకృతి వైపరీత్యాల సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా, ముందుగానే చర్యలు చేపట్టాలని ప్రభుత్వం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, వినియోగదారులకు అసౌకర్యం కలగకుండా విద్యుత్ సరఫరాను ఇవ్వాలని, తరచు అంతరాయం లేకుండా చూడాలని కొన్ని రోజుల క్రితం ఆ శాఖ అధికారులను, ప్రభుత్వం ఆదేశించింది. అయినా, అంతరాయాలు, కరెంటు కోతలలో మార్పు కనబడటం లేదని. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవటంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాత్రివేళల్లో ముసురు పడితే.. సరఫరాను పూర్తిగా నిలిపివేస్తున్నారని, అధికారులు ముందస్తు చర్యలు తీసుకొని, విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఏపీ ట్రాన్స్ కో ఉన్నతాధికారులు, స్థానిక అధికారులకు తగిన సూచనలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## 10 జరిగే తల్లిదండ్రుల మెగా సమావేశాలకు ముమ్మర ఏర్పాట్లు

**ఆహ్వానాల పంపిణీలో ఉపాధ్యాయుల తనమునకలు**



**కొయ్యలగూడెం,మేజర్‌న్యూస్** :రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ నిర్ణయం మేరకు పాఠశాలల్లో నిర్వహించనున్న మెగా తల్లిదండ్రుల సమావేశాలకు ముమ్మరంగా సన్నాహాలు జరుగుతున్నాయి. ఈనెల 10న జరిగేఈ వేడుకకు రావాల్సిందిగా తల్లిదండ్రులను ,పెద్దలను, ప్రముఖలను ఆహ్వానిస్తూ,ఆహ్వాన పంపిణీకార్యక్రమం లో ఉపాధ్యాయులు తలములకలయ్యారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ఈసమావేశాలను విజయవంతం చేయడానికి, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. మండలంలో రెండు ప్రభుత్వజూనియర్ కళాశాలలు, 12 ప్రభుత్వ, జెడ్పీ ఉన్నత పాఠశాలలు,మొత్తం42 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు ఈనెల 10 తల్లిదండ్రుల సమావేశాలు ఉత్సవ వాతావరణంలో నిర్వహించడా నికి ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి.మరోవైపు బడి బయట ఉంటున్న బడిఈడు పిల్లలందరినీ పాఠశాలలో చేర్పిం చేందుకు మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు, పాఠశాలల ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి బడికి హాజరుకాని పిల్లలను పాఠశాలలకు తీసుకు వెళ్లడానికి తల్లిదండ్రులను ఒప్పించడానికి ప్రత్యేకకార్యక్రమాన్ని చేపట్టి, నిర్వహిస్తున్నారు .ప్రైవేటు విద్యాసంస్థల్లో కూడా మెగా తల్లిదండ్రుల సమావేశం నిర్వహించాలని ప్రభుత్వం తాజాగా ఆదేశించడంతో వాటిల్లో కూడా ఈ ఉత్సవాలు జరపడానికి ఆయా యాజమాన్యాలు సిద్ధమౌతున్నాయి. మండల ఎంపీడీ కె.కిరణ్ కుమార్, మండల విద్యాశాఖాధికారి సురేష్, ఈ కార్యక్రమం విజయ వంతానికి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు.

## ప్రతి విద్యార్థికి భిన్నత్వంలో ఏకత్వాన్ని తెలియజెప్పాలి

**రాష్ట్ర విప్, బొలిశెట్టి శ్రీనివాస్**




**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** విద్యార్థి దశ నుండే భిన్నత్వంలో ఏకత్వాన్ని తెలియజెప్పాలని రాష్ట్ర విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో జాతీయ విద్యార్థి దినోత్సవ సందర్భంగా నియోజకవర్గంలోని కళాశాలల విద్యార్థులతో భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ ఐక్యతను చాటిచెప్పడానికే విద్యార్థులను ర్యాలీగా తిప్పుతున్నారని గుర్తు చేశారు. సాంస్కృతిక వైరుధ్యాలు ఉన్నప్పటికీ 'మనమంతా ఒకటే' అనే సందేశం ఈ ర్యాలీలో ఉందని, విద్యార్థులు కూడా ఇదే విషయాన్ని చాటిచెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, విద్యార్థి సంఘ నాయకులు జన సైనికులు పాల్గొన్నారు.

## ఫ్యాన్సీ,సిగరెట్ దుకాణాలను తనిఖీ చేసిన సీఐ ఆది ప్రసాద్



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెం పట్టణంలోని పలు సిగరెట్ అమ్మకాలు కొనసాగిస్తున్న దుకాణాలను పట్టణ సీఐ ఆది ప్రసాదు వారి సిబ్బంది తనిఖీ చేశారు. బాల కార్మికులు, నకిరే సిగరెట్లు, గుట్కా వంటి మాదకద్రవ్యాలు అమ్మకాలు జరుగుతున్నాయా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఏ క్రమంలో షాపు యజమానులకు అసాంఘిక కార్యక్రమాలకు అవకాశం ఇవ్వరాదని సూచించారు. పట్టణ పోలీసులు వారి సిబ్బంది పాల్గొన్నారు.

# ఆగిరిపల్లి జూనియర్ కళాశాలలో యాంటీ ర్యాగింగ్, సోషల్ మీడియా అనర్థాలపై అవగాహన




సిఐ రామకృష్ణ

**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:**ఆగిరిపల్లి జూనియర్ కళాశాలలో యాంటీ ర్యాగింగ్, సోషల్ మీడియా అనర్థాలను గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సునువ్వు నూజివీడు రూరల్ సిఐ కెరామకృష్ణ నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో సిఐ మాట్లాడుతూ యాంటీ ర్యాగింగ్ అనేది ఒక సామాజిక రుగాత్మక గా తయారయిందని, చదువుకునే రోజుల్లో ఏదో సరదాగా చేసే ర్యాగింగ్ వలన ఎదుటివారి మనోభావాలకు భంగం కలిగి,ఎంతో మనోవేదన చెందుతూ కొన్ని సందర్భాలలో ఆత్మహత్యలు చేసుకున్నటు వంటి విషయాలను గమనించిన ప్రభుత్వాలు వారు ర్యాగింగ్‌కు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు.సరదాగా చేసే ర్యాగింగ్ వలన ఇతరులకు ఎంతో ఇబ్బందికరంగా తయారవుతుందని పేర్కొన్నారు.

ఏదైనా పోలీస్ కేసులలో ఉంటే విద్యార్థిని, విద్యార్థులకు భవిష్యత్తు అంధకారం అవుతుందని,విదేశాల ప్రయాణాలకు గాని,పాస్ పోర్ట్ వెరిఫికేషన్ గాని ఆటంకాలుగా ఏర్పడతాయని,ప్రతి ఒక్కరూ తల్లిదండ్రుల ఆశయ సాధన కొరకు చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, 20 సంవత్సరాలు పాటు తల వంచి చదువుకుంటే 80 సంవత్సరాలు పాటు సుఖ పడతారని అన్నారు.సోషల్ మీడియా ద్వారా సైబర్ నేరగాళ్లు ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులకు గాలం వేసే, సంస్థలు ఎక్కువయ్యా యని,ఆన్లైన్లో వీరిచ్చే ప్రకటనలకు మోస పోకుండా నిరుద్యోగులు వెబ్సైట్ చిరునామా తనిఖీ చేసుకోవాలని,సంస్థ కార్యాలయానికి వెళ్లి ఉద్యోగాలకు నోటిఫికేషన్ వెలువరించారో లేదో తెలుసుకోవాలని సూచించారు.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఉద్యోగాలంటూ వెలువడ్డ ప్రకటన చూసి అనేక మంది మోసపోయినవారున్నారు. ఆన్లైన్ లో లోన్లు తీసుకుని వారు డబ్బులు కట్టిన ఇంకా డబ్బులు కట్టాలని బెదిరింపు కాల్స్, అసభ్య పదజాలంతో ఫోన్ చేయడం, మేసెజ్ లు పంపడం, ఏటీఎం సెంటర్లలో కార్డు క్లోనింగ్ డేటా సేకరించి డబ్బు మాయం చేయడం, బ్యాంక్ నుంచి ఫోన్ చేసినట్టు నమ్మించి ఖాతా, ఏటీఎం కార్డు నెంబర్, పిన్ నెంబర్ తీసుకుని అకౌంట్ నుండి డబ్బు మాయం చేసే ముఠాలున్నాయని తెలిపారు. మనకు పరిచయస్తులే ఫేస్‌బుక్‌ద్వారా వేధింపుల బాధితులు ఇటీవల ఎక్కువయ్యారు. ఇద్దరు మధ్య స్నేహం తెగదెంపులయ్యాక, గతంలో దిగిన ఫొటోలు అమ్మాయిలను శాపంగా మారుతున్నాయి.ఆ ఫొటోలను కాబోయే వరుడికి పంపి పెళ్లి ఆపేసిన ప్రబుద్ధులు చాలామంది ఉన్నారు. అందమైన ఫొటోతో ఫేస్బుక్ అకౌంట్ తెరిచి మోసం చేసిన వారున్నారు. ఇలాంటి విషయాల్లో జాగ్రత్తగా ఉండాలని,ఆన్లైన్లో డిస్కౌంట్ ధరకు వస్తువులు వుస్తున్నాయని ఆశపడి డబ్బుచెల్లించి మోసపోయినవారున్నారు. దుకాణాల్లో వస్తువుల నాణ్యతను చూసి కొనుగోలు చేయడం మంచిదని తక్కువ ధరకు వస్తుందని ఆశపడితేమోసపోకతప్పదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆగిరిపల్లి ఎస్ ఐ శుభ శేఖర్, పోలీస్ సిబ్బంది,జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, విద్యార్థిని,విద్యార్థులు, అధ్యాపకులు,తదితరులు పాల్గొన్నారు.

# అన్నార్తుల ఆకలి తీర్చాలి



లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ రంగరాజు



**ఉండి,మేజర్‌న్యూస్:** అన్నార్తుల ఆకలి తీర్చి సమాజంలో సేవమూర్తులుగా భాగస్వాములు కావాలని ఉండి లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గాదిరాజు రంగరాజు అన్నారు. మంగళవారం ఉండిలో పలుచోట్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గూడు, నీడ, తోడు లేని నిరుపేదలకు,పూట గడవని కూలీలకు డొక్కా సీతమ్మ అన్న ప్రసాదం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. దాత కాగిత మహంకాళి మాట్లాడుతూ హంగర్ ప్రోగ్రాంలో భాగంగా ప్రతీ ఏటా అన్నదానం కార్యక్రమం లయన్స్ క్లబ్ చేస్తుంది అన్నారు.లయన్ గాదిరాజు వెంకటేశ్వరరాజు మాట్లాడుతూ ఒక పూట కూడా అన్నం దొరకని అభాగ్యులు ఎంతో మంది ఉన్నారని అన్నారు.కార్యక్రమలో బుద్ధరాజు సుబ్బరాజు,సత్తి బ్రహ్మారెడ్డి,గొట్టుముక్కల రాము,పాలతీర్ధపు నరసింగరావు, కలిదిండి సీతారామరాజు,పూస పాటి వేంకట్రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య ప్రదాత, జలయజ్ఞ విధాత, రైతు బాంధవుడు డాక్టర్ వైయస్సార్





**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:**ఆరోగ్యశ్రీ ప్రధాత పేదవారి గుండెల్లో తనదైన ముద్ర వేసుకున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి ఉత్సవాలను వాడవాడల ఎంతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ హోమ్ మినిస్టర్ గోపాలపురం వైసీపీ ఇంచార్జ్ తానేటి వనిత పాల్గొని దివంగత నేత స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు మధ్య భారీ కేక్ ను కట్ చేసి అందరికీ అందించారు. అలాగే కొమ్మర, తిమ్మాపురం పలు గ్రామంలో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కటింగ్ వనిత చేతుల మీదుగా చేశారు. అనంతరం వనిత మాట్లాడుతూ దివంగత నేత ఆరోగ్యశ్రీ ప్రధాత పేదవాళ్ల గుండెల్లో చెరగని తనదైన ముద్ర వేసుకున్నారు.వారు మనమధ్య లేకపోయినప్పటికి వైయస్సార్ పెట్టిన అనేక పథకాలతో రైతులకు,పేద ప్రజలకుఎంతో లబ్ది చేకూరిందని ఆమె అన్నారు. తనయుడు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఐదు సంవత్సరాల కాలంలో ప్రజల్లో ఎన్నో నవరత్నాల పథకం ద్వారా ప్రజలకి సేవ చేసుకున్నారు. తండ్రికి తగ్గతనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు బొండాడ మోహిని వెంకన్న బాబు,మండల అధ్యక్షులు ప్రతాప నేని వాసు,టౌన్ ప్రెసిడెంట్ అచ్యుత ఏసుబాబు, పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, పెద్దిరెడ్డి నాగేశ్వరరావు,చిలుకూరు చంద్రశేఖర్,బొండాడ సాక్షికిరావు, పోనమాల ఉమామహేశ్వరరావు, ఉక్కుర్తి వెంకటరావు,చిలుకూరు నాగ సుబ్రహ్మణ్యం,చెన్నూరి రామకృష్ణ, ములకాల పానకాలు, బొంతు సింహాచలం, డి ప్రసాదు, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా భారీ అన్న సమారాధన



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** స్థానిక తూర్పు వీధిలో సీతారామ లక్ష్మణ సమేత దాసాంజనేయ స్వామి వారి ఆలయంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం ఉదయం నాయి బ్రాహ్మణుల ఆధ్వర్యంలో రుచికరమైన వివిధ రకాల పిండి వంటకాలతో భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కుంటం స్వర్ణలత, మొగతడకల సంజయ్ చేతుల మీదుగా ప్రారంభించారు.వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు, గ్రామస్తులు 3వేల మంది స్వామివారి ప్రసాదాన్ని సేకరించారు. ఈ క్రమంలో నాయక బ్రాహ్మణుల పెద్దలు పాల్గొన్నారు.

## నరసింహ స్వామి సన్నిధిలో పత్తికొండ ఎమ్మెల్యే శ్యాంబాబు



**ద్వారకాతిరుమల ,మేజర్‌న్యూస్:** చిన్న వెంకన్న ఆలయానికి దత్తత దేవాలయమైన ఐఎస్ జగన్నాధపురం సుందరగిరిపై స్వయం వ్యక్తిగా కొలువైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయానికి పత్తికొండ ఎమ్మెల్యే శ్యాం బాబు మంగళవారం ఉదయం విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిగా ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ క్రమంలో ఏఈఓ నటరాజరావు, సిబ్బంది ఉన్నారు.

## గ్రామీణ అభివృద్ధిలో భాగంగా పచ్చదనం పెంచాలి



**ద్వారకాతిరుమల ,మేజర్‌న్యూస్:** గ్రామంలోని మంగళవారం నిర్వహించిన పండ్ల మొక్కలు నాటే కార్యక్రమానికి పంచాయతీ సర్పంచ్ కుంటం స్వర్ణలత, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ హాజరై వారి చేతుల మీదగా పండ్ల మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా గ్రామీణ అభివృద్ధిలో భాగంగా పచ్చదనం పెంపునకు తోడ్పడే పనులకు ప్రభుత్వం ఎంతో సహకరిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్క నాటి దానికి శాశ్వత సంరక్షణ కల్పించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చింతలపూడి ఏపీ డి పురుషోత్తం, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ కార్మికులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## తరగతి గదులు పెంచాలని ఎంఈఓకి వినతి పత్రం



**ద్వారకతిరుమల,మేజర్‌న్యూస్:** మండలలోని దొరసాని పాడు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో 6,7,8 తరగతిలను ఏసమాచారము లేకుండా తీసివేసి వేయడంతో విద్యార్థిని,విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీనిపై వారి తల్లిదండ్రులు సోమవారం ఉదయం ఎంఈఓ పరస వెంకట్రావుకు తరగతి గదులను పెంచాలని వినతి పత్రాన్ని అందించారు.

# హెచ్ఐవి బాధితులు ఆరోగ్యంగా మెలగవచ్చు



ఁమానవత ఆధ్వర్యంలో పౌష్టికాహారం పంపిణీ

**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** సమాజంలో హెచ్ఐవి బాధితులు భయపడాల్సిన అవసరం లేదని మంచి పౌష్టికాహారం, వైద్యుల సూచించిన మందులను క్రమం తప్పకుండా వాడితే ఆరోగ్యవంతులుగా మెలుగుతారని పాలకొల్లు మానవతా డైరెక్టర్స్ కమిటీ చైర్మన్, డాక్టర్ కె ఎస్‌పి ఎన్ వర్మ తెలిపారు. పాలకొల్లు పట్టణ కొత్తపేట ఆరోగ్య కేంద్రంలో మానవతా స్వచ్ఛంద సంస్థఆధ్వర్యంలో హెచ్ఐవి బాధితులకు పౌష్టికాహార ప్యాకెట్లు, పలావ్ ఆహార పొట్లాలను దాతలు రేపాక ప్రవీణ్ భాను, కొమ్ముల మురళీకృష్ణ ఆర్థిక సహకారంతో అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన పంపిణీ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మానవతా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు బొక్క రమాకాంత్ మాట్లాడుతూ ప్రతినెలా సంస్థ ఆధ్వర్యంలో పౌష్టికాహారం అందజేయడంతో పాటు భవిష్యత్తులో శాశ్వతంగా ఉపయోగపడే ప్రాజెక్టును చేపడతామని తెలిపారు. దాత ప్రవీణ్ భానును సంస్థ ప్రతినిధులు సత్కరించారు.

ఆయన మాట్లాడుతూ సంస్థ ద్వారా గత మూడు ఏళ్లుగా పౌష్టికాహారం అందజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యురాలు మణి చాగి,సంస్థ ముఖ్య ప్రతినిధులు ముత్యాల రామారావు, ముత్యాల శ్రీనివాస్, సంస్థ కార్యదర్శి ముత్యాల ప్రదీప్, కోశాధికారి వారధి వెంకటరమణ, ధనాని సూర్య ప్రకాష్, గుడాల హరిబాబు, బోళ్ల శ్రీనివాస్, సిద్ధాన్ని బాలశంకరం, బొక్క గంగాధర్, విన్నకోట వెంకటరమణ, గొర్రెల నాగబాబు, చిలుకూరి చిట్టి బుల్లెమ్మ, పాజిటివ్ పీపీ ఆర్ నోట్ ప్రతినిధులు శేష రాజ్యం, శశికళ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కొల్లూరి ఆధ్వర్యంలో దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. జీలుగుమిల్లి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ లలో వైయస్సార్ జయంతి వేడుకలు పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. దర్భగూడెం పంచాయతీలో వైసీపీ సీనియర్ నాయకులు కొల్లూరి రాంబాబు ఆధ్వర్యంలో దర్భ గూడెం లక్ష్మీపురం గ్రామాలలో దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి,భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగజ్జీవన్ రావ్, మాతృమూర్తి మదర్ థెరిసా, దివంగత నేత రాజీవ్ గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉప సర్పంచ్ ఎంపీటీసీ పలువురు నాయకులు మాట్లాడుతూ 108,104 వాహనాలను ఏర్పాటు చేసి సకాలంలో రోగులకు సేవలందించే సులువైన మార్గాన్ని ప్రజలకు కల్పించారని రాష్ట్రంలో రైతు బాగుంటేనే ప్రజలు బాగుంటారనే ఉద్దేశంతో రైతు రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవడం జరిగిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ సున్నం ఉషారాణి, ఉప సర్పంచ్ కేతరెడ్డి రాఘవరెడ్డి ఎంపీటీసీ కంచర్ల సుధారాణి, తాటియాకుల గూడెం ఎంపీటీసీ సున్నం సురేష్ వార్డు మెంబర్ కుమ్మరపల్లి ప్రకాష్, నాయకులు కొప్పుల చౌదర రెడ్డి,అంబటి పుల్లారెడ్డి,పైడిమర్ల ప్రసాద్ రెడ్డి, పరెడ్డి పిచ్చి రెడ్డి, పైడిమర్ల జగన్మోహన్ రెడ్డి, కంచర్ల పాండు రంగారావు, గుడెల్లి రవి, గుర్రాల సురేష్, యర్ర మాల సత్యనారాయణ, అక్కిసెట్టి ప్రసాద్ (పల్లయ్య) పోతయ్య, డాక్టర్ చక్రవర్తి, పిల్లగోళ్ల శ్రీను, కొండపల్లి రామారావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏబీవీపీ 77వ ఆవిర్భవ దినోత్సవం - ర్యాలీ



**భీమవరం,మేజర్‌స్యూస్ :** పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) 77వ ఆవిర్భవ దినోత్సవం,జాతీయ విద్యార్థి దినోత్సవంనిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు విగ్రహంవద్ద నుండి ప్రతిష్ఠాత్మక ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేవైఎం పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు కలిదిండి వినోద్‌వర్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 77 సంవత్సరాలుగా ఏబీవీపీవిద్యార్థిసమస్యల పరిష్కారం, జాతీయ పునర్నిర్మాణం, సామాజిక వికాసం కోసం అనేక ఉద్యమాలు చేసిందని అన్నారు. దేశాభివృద్ధికి విద్యార్థి శక్తిని మేల్కొలిపే ఉద్యమాలే ఏబీవీపీకి బలం చేకూర్చాయని వినోద్ వర్మ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఏబీవీపీ పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం విభాగ్ కన్వీనర్ కాయిత డిన్ను చందు, జిల్లా కన్వీనర్ రాయి వెంకట్,నగర్ కార్యదర్శి జగదీష్,సాయి కృష్ణ, ప్రశాంత్, సన్నీ, రోహిత్, భరత్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు గవర్నర్‌చే రెడ్ క్రాస్ సేవలకు అవార్డుల ప్రదానం

### - అవార్డులు అందుకుంటున్న ముగ్గురు ప.గో.జిల్లా అధికారులు







**భీమవరం,మేజర్‌స్యూస్ :** పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన ముగ్గురు జిల్లా అధికారులు ఈనెల 9వ తేదీ బుధవారం విజయవాడలో రాష్ట్ర గవర్నర్‌చే రెడ్‌క్రాస్ అవార్డులను అందుకోనున్నారు. అవార్డులు పొందిన వారిలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ఎం.ఎస్.ఎస్. వేణుగోపాల్, మాజీ జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.వెంకట రమణ ఉన్నారు. ఈ అధికారులు ముగ్గురూ వారి శాఖల ద్వారా 2022-2023 అండ్ 2023-2024 ఆర్థిక సంవత్సరాలులలో రెడ్‌క్రాస్ కోసం తలసరి రూ.5లక్షలకుపైగా నిధులు సమీకరించడం ద్వారా సంస్థ కార్యకలాపాలకు అమూల్యమైన తోడ్పాటును అందించినందుకు ఈ అవార్డులకు ఎంపిక చేయడం జరిగింది. సేవాభావం,సామాజిక బాధ్యతతో ఈ కార్యాచరణను విజయవంతం చేయడంలో వారు కీలక పాత్ర పోషించారు. రెడ్‌క్రాస్ రాష్ట్ర శాఖ వార్షిక సర్వసభ్య సమావేశం సందర్భంగా ఈ పురస్కార ప్రదానోత్సవం జరుగునున్నది. ఈ సందర్భంగా చదలవాడ నాగరాణి,జిల్లా జాయింట్ కలెక్టర్,ఉపాధ్యక్షుడు టి.రాహుల్‌కుమార్ రెడ్డి,రెడ్‌క్రాస్‌పశ్చిమగోదావరి చైర్మన్ డా.ఎం.ఎస్.వి.ఎస్. భద్రిరాజు,వైస్ చైర్మన్ వబిలిసెట్టి కనకరాజు, ట్రెజరర్ కె.బి.తిరుపతి రాజు, జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యులు ఈఅవార్డుల అందుకుంటున్న అధికారులను హృదయ పూర్వకంగా అభినందించారు.

## మరణం లేని మహానేత వైయస్సార్



**కైకలూరు,మేజర్‌న్యూస్,** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మరణం లేని మహానేతగా ప్రజల గుండెల్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి చిరస్థాయిగా నిలిచి ఉంటారని గ్రామ సర్పంచ్ ఏసుబాబు పేర్కొన్నారు. మాజీ శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు ఆదేశాల మేరకు కలిదిండి మండలం చిన తాడినాడ గ్రామంలో స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు ఈ సందర్భంగా గండికోట ఏసుబాబు మాట్లాడుతూ మనసున్న మారాజు వైయస్ ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వల్ల ప్రతి పేదవాడికి సహాయం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కుసంపూడి కనకదుర్గా రాణి (బుజ్జమ్మ), గ్రామ పార్టీ అధ్యక్షుడు గొల్ల మరియరాజు, వైస్ సర్పంచ్ యళ్ళ స్టీవెన్ సన్, పార్టీ నాయకులు యళ్ళ సువర్ణరాజు, కోరే శేఖర్, బందుల ధర్మరాజు, యళ్ళ రత్నారాజు , పండు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపురంలో పరిపాలనలో తొలి అడుగు



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** మండలంలోని తిమ్మాపురం గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం "సుపరిపాలనలో తొలి అడుగు"కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధిని ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గంటా శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు కోయలమూడి వెంకట సరిత రామ్మోహన్రావు, సీనియర్ నాయకులు ఆచంట సత్యనారాయణ, ఏపూరి కిషోర్, బయ్యవరపు శివ, తదితరులు పాల్గొన్నారు.

## దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్సార్‌కు ఘన నివాళులు



**పాలకొల్లు, మేజర్‌న్యూస్** :దివంగత నేత వైయస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఇన్చార్జి గుడాల శ్రీ హరి గోపాలరావు ( గోపి )ఆద్వర్యంలో స్థానిక వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెసు పార్టీ మహిళా విభాగం ప్రదాన కార్యదర్శి కర్రా జయ సరిత. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంతో మంది పేద బడుగు బలహీన వర్గాలకు, పేద విద్యార్థులకు అనేక సంక్షేమ అభివృద్ధి పనులు చేసి చిరస్థాయిగా అందరు మనసులో నిలిచారని అన్నారు,ఈ కార్యక్రమంలో మహిళా కార్యకర్తలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు, అనంతరం అంజలి మానసిక దివ్యాంగుల పాఠశాల నందు భోజనాలు ఏర్పాటు చేశారు.

# ఓటమి ఎరుగని ధీరుడు వైయస్సార్



పెనుమంట్ర,మేజర్‌న్యూస్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి బడుగు బలహీన వర్గాల ఎదుగుదలకు,పేద విద్యార్థుల చదువు కొరకు, అణగారిన వర్గాల ఆరోగ్యానికి కుల మతాలు పార్టీలకు అతీతంగా ప్రజలందరి భవిష్యత్తుకు రాష్ట్రంలో సంక్షేమ పునాదులు వేసిన గొప్ప మహోన్నత వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని పోడూరు మండల వైఎస్సార్సీపీ అధ్యక్షులు,కొర్రపాటి వీరాస్వామి కొనియాడారు.మంగళవారం పోడూరు మండలం పెనుమదం గ్రామంలో ఆయన వైఎస్ఆర్పి శ్రేణులతో కలిసి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను అత్యంత అంగరంగ వైభవంగా జరిపించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులను అర్పించి బాగోద్వేగానికి గురయ్యారు,తదనంతరం కేక్ కటింగ్ చేసి వైఎస్ఆర్పి శ్రేణులకు తినిపించారు.ఈ సందర్భంగా వైసీపీ పోడూరు మండలం అధ్యక్షులు కొర్రపాటి వీరస్వామి మాట్లాడుతూ, 1978లో తొలిసారిగా పులివెందుల శాసనసభ నియోజకవర్గం నుంచి గెలిచి శాసనసభలో అడుగుపెట్టిన వైయస్ రాజశేఖర్ రెడ్డి మొత్తం ఆరుసార్లు పులివెందుల నియోజకవర్గం నుంచి శాసన సభ్యులుగా ఎన్నికయ్యారని, నాలుగు సార్లు కడప నుంచి లోకసభకు ఎన్నికయ్యారని ఓటమి ఎరుగని ధీరుడు అని తెలిపారు. 2003లో పాదయాత్రను ప్రారంభించి మండు వేసవిని సైతం లెక్కచేయకుండా 1460 కిలోమీటర్లు నడిచి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి ముఖ్యమంత్రి అయ్యారని అన్నారు. తదనంతరం ముఖ్యమంత్రిగా రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఉచిత విద్యుత్తుపై తొలి సంతకం చేసి, ఫీజు రీయింబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ, వృద్ధులకు పెన్షన్ పెంపు, భారీ నీటి ప్రాజెక్టుల నిర్మాణం, 108, బడుగు బలహీన వర్గాలకు ఇందిరమ్మ ఇల్లు, ఇలా చెప్పుకుంటే అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి పేద ప్రజలకు అందించి వారి గుండెల్లో స్థిర స్థాయిగా నిలిచిన మహా యోధుడు వైయస్ రాజశేఖర్ రెడ్డిని తెలియజేశారు. ఆయన బాటలోనే ఆయన తనయుడు వైఎస్ఆర్పి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి, వైయస్ జగన్మోహన్ రెడ్డి కూడా పేద ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోవాలని అనేక సంక్షేమ కార్యక్రమాలు, అమ్మ ఒడి, రైతు భరోసా, గ్రామ సచివాలయాల నిర్మాణం, రైతు భరోసా కేంద్రాలు నిర్మాణం, విలేజ్ క్లినిక్లు వాలంటరీ వ్యవస్థ, వంటివి ప్రవేశపెట్టి ఆయన ముఖ్యమంత్రిగా లేకుంటే నేటి రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎటువంటి విధ్వంస పాలన సాగుతుందో ప్రజలకు అర్థమయ్యేలా పరిపాలన చేశారని కొనియాడారు. కాబట్టి 2029లో వైఎస్ఆర్పి విజయమే లక్ష్యంగా, పాలకొల్లు నియోజకవర్గంలో గుడాల గోపి గెలుపుని లక్ష్యంగా చేసుకుని ఎటువంటి కష్టాన్నైనా ఎదుర్కొని పనిచేసి వైయస్సార్సీపి బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి గ్రామ అధ్యక్షులు గెద్దాడ వెంకటరమణ, యూత్ మండల అధ్యక్షులు దిగమర్తి నాగరాజు, ముమ్మిడివరపు ఆంజనేయులు,లీగల్ సెల్ మండల అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు,పాలకొల్లు నియోజకవర్గం బూత్ కమిటీ కన్వీనర్ కొల్లు వెంకట్రావు, ఎం రాము, బీరా రాజశేఖర్, దొంగ భాస్కరరావు,బత్తుల సుధాకర్, టి రత్నరాజు,దుక్కిపాటి జగపతి, వైఎస్ఆర్పి కార్యకర్తలు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# గంజాయి రహిత తాడేపల్లిగూడెంకు సహకరించాలి

### పట్టణ సీఐ బోణం ఆది ప్రసాద్



తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:గంజాయిరహిత తాడేపల్లిగూడెం పట్టణంగా తీర్చిదిద్దడానికి ప్రజలంతా సహకరించాలని పట్టణ సీఐ బోణం ఆదిప్రసాద్‌కోరారు మంగళవారం తాడేపల్లిగూడెం పట్టణంలోని కళాశాలలు, పోలీస్ ఐలాండ్ సెంటర్, మార్కెట్ సెంటర్, ఎన్టీఆర్ చౌక్, జీవీ మాల్ సెంటర్ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ఆది ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ నయీమ్ అస్మి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. గంజాయి రహిత ఆంధ్ర ప్రదేశ్ సాధనలో భాగంగా ప్రభుత్వం విరివిగా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ప్రజలకు వినూత్న రీతిలో తెలియజేయాలనే ఆకాంక్షతో కళాకారుల సహకారంతో కళాజాత ఏర్పాటుచేసినట్లు వివరించారు .ప్రజలందరూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. పోలీసు,ట్రాఫిక్‌సిబ్బంది,విద్యార్థులుఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటీలలో మాజీ ప్రధాని వాజ్‌పాయ్ విగ్రహాన్ని నెలకొల్పాలి

### బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు దేవానంద్



నూజివీడు,మేజర్‌న్యూస్: ఏలూరు జిల్లా నూజివీడు రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ట్రిపుల్ ఐటీ క్యాంపస్ లో మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజ్ పాయ్ విగ్రహం ఏర్పాటుకు అనుమతినివ్వాలని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్ గారు అన్నారు. ఈ మేరకు దేవానంద్ గారు మంగళవారం ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ అమర్నాద్ కుమార్ గారిని నూజివీడు లోని ఆయన కార్యాలయంలో స్వయంగా కలిసి కోరారు.గ్రామీణ ప్రాంతం నుంచి ఉన్నత విద్యను అభ్యసించేందుకు వేలాది మంది విద్యార్థులు ట్రిపుల్ ఐటీ క్యాంపస్ కు వస్తున్నారని, అలాంటి విద్యార్థులకు బహుముఖ ప్రజ్ఞాశాలి, ఉన్నత విలువలతో కూడిన విశిష్ట రాజకీయాలను నడిపిన ఆదర్శప్రాయులు, పరిపాలన దక్షులు మచ్చలేని మహామనిషి వాజ్ పాయ్ గా ప్రజలలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. అటువంటి మహానుభావుడు వాజ్ పేయ్ జీవిత చరిత్ర బావితరాలకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. డిసెంబర్ 25 వాజ్ పాయ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహం ట్రిపుల్ ఐటీ లో ఏర్పాటు చేసేందుకు అనుమతులు మంజూరు చేయాలనీ దేవానంద్ కోరారు. ఆయనతో పాటు జిల్లా బిజెపి నాయకులు ఎం. రాజశేఖర్, నూజివీడు పట్టణ ప్రధాన కార్యదర్శులు దద్దనాల రవికిషోర్, దోసపాటి మల్లిఖార్జున జగదీష్, కార్యదర్శి సూర్య ప్రకాష్ కుమార్, పవన్, సాయి తదితరులు పాల్గొన్నారు. అమ్మ పేరుతో మొక్క నాటిన దేవానంద్ ఏలూరు జిల్లా బిజెపి అధ్యక్షులు సి. హెచ్. విక్రమ్ కిషోర్ ఆదేశాల మేరకు ట్రిపుల్ ఐటీ క్యాంపస్ లో అమ్మ పేరుతో మొక్కను దేవానంద్ గారు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతీ వ్యక్తి తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులతో పాటు ట్రిపుల్ ఐటీ సిబ్బంది పాల్గొన్నారు.

# డా.వైఎస్ఆర్‌కు ఘన నివాళులు

### మాజీ డిప్యూటీ సీఎం 'కొట్టు'



తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంత పురస్కరించుకొని పట్టణంలో పలు సేవా నిర్వహించారు. ముందుగా పోలీస్ ఐలాండ్ సెంటర్లో ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మాజీ ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ పూలమాలవేశారు. ముందుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రిక్షా కార్మికులకు పేదవారికి పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## తోటపల్లి సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం



ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్: మండల పరిధి తోటపల్లి గ్రామంలో సుపరి పాలనలో తొలి అడుగు మూడవరోజు కార్య క్రమాన్ని మంగళవారం ప్రారం భించి,బీసీ కాలనీలో గడపగడపకు తిరుగుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో అమలు జరుగుతున్న సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించి,వారి నుంచి ప్రభుత్వం పట్ల ప్రజల యొక్క అభిప్రాయాలు తెలుసుకున్నారు.మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పట్ల అలాగే చదువుకునే పిల్లలకు తల్లి దీవెన పథకాల పట్ల సంతృప్తి వ్యక్తం చేయడం జరిగిందిని,అలాగే రాబోయే కాలంలో అన్నదాత సుఖీభవ నిరుద్యోగ భృతి ఉచిత బస్సు ప్రయాణం తదితర పథకాలను ప్రజలకు ఈ ప్రభుత్వం అమలు చేస్తుందని వివరించారు.అదేవిధంగా నిరుద్యోగ యువతకు 16 వేల పైసలకు టీచర్ పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చేయడం జరుగుతుందని,చంద్రబాబు నాయుడు,లోకేష్ బాబు దేశ విదేశాల నుంచి 9 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను సేకరించి పరిశ్రమల స్థాపనకు ఇతోతికంగా కృషి చేస్తున్నారని, ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు తెలియజేయసారు.ఈ కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు ఆరేపల్లి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు మండవ రామకృష్ణ, గ్రామ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కలపాల ఉదయ్ కుమార్,పరిమి రవికుమార్ సునీల్ వర్మ ఆరేపల్లి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



పెనుమంట్ర,మేజర్‌న్యూస్ : పెనుమంట్ర గ్రామంలో వైఎస్ఆర్పి అధ్యక్షుడు తేతలి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 76,వ జయంతి వేడుక లు ఘనంగా నిర్వహించారు, కార్యక్రమంలో సర్పంచ్ తాడిపర్తి ప్రియాంక, ఉప సర్పంచ్, భూపతి రాజు శ్రీనివాసరాజు, ఎంపీటీసీ, చింతపల్లి మంగాదేవి, గురువు సర్పంచ్ నాగరాజు, వైఎస్ఆర్పి నాయకులు, కొవ్వూరి మోహన్ రెడ్డి, చిరంజీవి రెడ్డి, హరి ప్రసాద్ రెడ్డి సాయి నారాయణ రెడ్డి, తమ నంపూడి శ్రీనివాస్ రెడ్డి, తేతలి బాపిరెడ్డి, దొంగ నరసింహమూర్తి, నల్లమిల్లి గోపిరెడ్డి, వార్డు మెంబర్ భూషణం, తాడిపర్తి ప్రసన్నకుమార్, అంగర నాగరాజు, నల్లమిల్లి గణపతి రెడ్డి, వైఎస్ఆర్పి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.